నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# రాజన్న సిరిసిల్ల

బుధవారం 29 నవంబర్ 2023
WEDNESDAY, NOVEMBER 29, 2023 | RAJANNA SIRCILLA | 3



సిరిసిల్ల అంబేద్కర్ చౌరస్తాలో మాట్లాడుతున్న మంత్రి కేటీఆర్

## దరిద్రాన్ని మళ్లీ తెచ్చుకుందామా..?

అభివృద్ధి చేసే సమయంలో కులం, మతం గుర్తుకురావు. ఎన్నికలు రాగానే కులం, మతం అంటూ పార్టీలు వస్తున్నయ్. వాటిపై అప్రమత్తంగా ఉండాలె. అభివృద్ధే నా కులం, సంక్షేమమే నా మతం. కులం మతం కాకుండా అభివృద్ధిని చూసి దీవించండి. ఆగమైతే మోసపోతం. కాంగ్రెస్ కొత్త పార్టీ కాదు, అదో చెత్త పార్టీ. పదకొండు సార్లు అధికారమిస్తే ఏం చేసిన్రు? రైతుల, నేతన్నల ఆత్మహత్యలను నివారించినరా..? కరెంటు సక్కగ ఇచ్చిన్రా? నీళ్లు సక్కగ ఇచ్చిన్రా? ఇప్పుడొచ్చి ఏం చేస్తరు? వాళ్లను నమ్మి దిక్కుమాలిన దరిద్రాన్ని మళ్లీ తెచ్చుకుందామా..? అందుకే ప్రజలు ఆలోచించాలి. కండ్ల ముందున్న అభివృద్ధిని, ఇంటికి చేరిన సంక్షేమాన్ని చూసి ఆదరించాలి.

**- మంత్రి కేటీఆర్**



సిరిసిల్ల అంబేద్కర్ చౌరస్తాలో రోడ్ షోకు అశేషంగా తరలివచ్చిన ప్రజలకు అభివాదం చేస్తున్న మంత్రి కేటీఆర్

# బీఆర్ఎస్‌దే హవా

**నెల రోజులుగా జనంలోనే అభ్యర్థులు**

**సకల జనుల నుంచి పెరిగిన మద్దతు**

**ముగిసిన ప్రచారం.. ఆఖరి రోజూ హోరాహోరు**

**గెలుపు ధీమాలో శ్రేణులు** | మధ్యపేజీలో..

అసెంబ్లీ ఎన్నికల ప్రచార పర్వం ముగిసింది. పోలింగ్‌కు 48 గంటల ముందే నిలిపేయాల్సి ఉండగా, మంగళవారం సాయంత్రం 5గంటలకే బంద్ అయింది. నెల నుంచి జోరుగా సాగిన ప్రచారం, ఆఖరి రోజూ హోరెత్తింది. రోడ్ షోలు, భారీ ర్యాలీలు, సభలతో ఎక్కడ చూసినా రాజకీయ వేడి కనిపించింది. అయితే ఆది నుంచీ ప్రజల మధ్యే ఉన్న సిరిసిల్ల, వేములవాడ, మానకొండూర్, చొప్పదండి బీఆర్ఎస్ అభ్యర్థులు కేటీఆర్, చల్మెడ లక్ష్మీనరసింహారావు, రసమయి బాలకిషన్, సుంకె రవిశంకర్ అప్పుడే గెలుపు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఆగస్టులో అభ్యర్థులను ప్రకటించగా, అప్పటి నుంచే రంగంలోకి దిగారు. నిత్యం ప్రజాక్షేత్రంలో తిరుగుతూ.. ప్రతి గడపనూ తడుతూ జనంతో మమేకమయ్యారు. తొమ్మిదిన్నరేండ్లలో చేసిన అభివృద్ధిని.. తాము గెలిస్తే చేయబోయే పనులను, బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. ఇటు ప్రజా ఆశీర్వాద సభలతో అధినేత కేసీఆర్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జోష్ నింపారు. కాంగ్రెస్ పాలనలో అనుభవించిన కష్టాలు, ఇప్పుడు మళ్లీ కరెంట్‌పై దొంగ మాటలు, ధరణి, రైతుబంధుపై చేస్తున్న కుట్రలు.. బీఆర్ఎస్ పాలనలో విజయాలు, 24గంటల కరెంట్, ధరణి, రైతుబంధుతో జరుగుతున్న మేలును తమ ప్రసంగాల్లో వివరిస్తూ ప్రజల్లో ఆలోచన రేకెత్తించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వినియోగం, ప్రధానంగా ఆగమాగమై ఓటేస్తే జరిగే పరిణామాలు, ఆలోచించి వేస్తే కలిగే ప్రయోజనాలను వివరించగా, ప్రతి గ్రామంలోనూ జోరుగా చర్చిస్తున్నారు. ప్రతి విషయాన్నీ అంగీకరిస్తూ.. సంపూర్ణ విశ్వాసం ప్రకటిస్తున్నారు.

**- రాజన్న సిరిసిల్ల, నవంబర్ 28 (నమస్తే తెలంగాణ)**

ఎట్లుండె సిరిసిల్ల.. ఎట్లయిందో చూడండి

ఈ ఎన్నికల్లో అద్భుత తీర్పునివ్వండి

# దమ్ము చూపాలె.. దుమ్ము లేపాలె..

..వివరాలు 2లో

నన్ను దీవించి గుర్తింపునిచ్చింది సిరిసిల్ల ప్రజలే

నా చర్మం ఒలిచి చెప్పులు కుట్టించినా మీ రుణం తీర్చుకోలేను

- ఎగిరేది గులాబీ జెండే.. వచ్చేది కేసీఆర్ ప్రభుత్వమే
- మీ బిడ్డగా మరోసారి ఆశీర్వదించండి
- వందేండ్లు చెప్పుకునే అభివృద్ధి చేసి చూపిస్త
- దేశంలోనే నంబర్‌వన్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుత
- ఈ ప్రాంతాన్ని మరో తిర్పూర్‌గా చేయడమే నా కల
- సిరిసిల్ల రోడ్‌షోలో మంత్రి కేటీఆర్

'మీరు నన్ను సిరిసిల్ల ఎమ్మెల్యేగా ఆశీర్వదించి.. రాజకీయ గుర్తింపు ఇచ్చిన్రు. మీకు ఏమిచ్చి రుణం తీర్చుకోలేను. నా చర్మం ఒలిచి మీకు చెప్పులు కుట్టించినా తక్కువే. ఈ ప్రాంతానికి పరిశ్రమలను తీసుకొస్త. ఐటీ, టూరిజం ఇండస్ట్రీ ఏర్పాటు చేస్త. మిడ్‌మానేర్‌ను టూరిజం హబ్‌గా మారుస్త. అత్యాధునికతను అందిపుచ్చుకొని తిర్పూర్‌కు దీటుగా చేస్త. త్వరలో సిద్దిపేట నుంచి సిరిసిల్ల వరకు రైలు కూత వినిపిస్త. సిరిసిల్లకు దేశంలోనే ప్రత్యేక గుర్తింపు తీసుకొస్త. ఇదే నా కల' అని సిరిసిల్ల బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి కేటీఆర్ భావోద్వేగానికి లోనయ్యారు. మీరిచ్చిన అవకాశంతో చిరకాలం గుర్తుండేలా.. వందేండ్లు చెప్పుకునేలా సిరిసిల్లను అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం ఆయన జిల్లా కేంద్రంలో ర్యాలీ రోడ్ షో నిర్వహించారు. అంబేద్కర్ చౌరస్తాలో అశేషంగా తరలివచ్చిన ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. సిరిసిల్ల నాడు ఎట్లుండేదో.. నేడు ఎట్లయ్యిందో మీరే చూడాలని, తీనను ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఎన్నికల్లో సిరిసిల్ల ప్రజలు దమ్ము చూపాలని, దుమ్మురేపాలని, అద్భుతమైన తీర్పునివ్వాలని పిలుపునిచ్చారు.

**- సిరిసిల్ల/సిరిసిల్ల టౌన్, నవంబర్ 28**